క్లుప్తంగా

ఆశీస్సులు



నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం ఇస్తున్న కళత్తూరు నారాయణస్వామి

గంగాధర నెల్లూరు: చిత్తూరులో రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకులు గుణశేఖర్ రెడ్డి కుమార్తె దీప్తిక, భాను ప్రకాష్ రెడ్డి వివాహ రిసెప్షన్‌కు హాజరై మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, చిత్తూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయానంద రెడ్డి, సత్యవేడు ఇన్‌చార్జ్ నూకతోటి రాజేష్ తదితరులు ఆశీర్వదించారు. పార్టీ నాయకులు ఆనగంటి హరికృష్ణ, జిల్లా, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అలరించిన 'అర్జున తపస్మాన్'



వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీ మొరవలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో మహా భారత ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజల అనంతరం అర్జున వేషధారి శివతత్వ గీతాలను ఆలపిస్తూ తపస్మాన్‌ను అధిరోహించాడు. సంతానలేమితో బాధపడుతున్న మహిళలు వరపడ్డారు. మధ్యాహ్నం భాగతారిణి హరికథాగానం చేశారు.

సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాల పంపిణీ



పాడి రైతులకు మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

పాలసముద్రం: స్థానిక పశు వైద్యశాలలో బుధవారం సబ్సిడీపై రైతులకు మొక్కజొన్న, జొన్నలను జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ పంపిణీ చేశారు. వీటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలానికి మొక్కజొన్నలు 3 టన్నులు, జొన్నలు 2 టన్నులు వచ్చాయని, మొక్కజొన్న 5 కేజీలు సబ్సిడీపై రూ.85, జొన్నలు 5 కేజీలు రూ.115 లకే ఇస్తున్నట్లు పశువైద్యాధికారి అనిజ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్‌రెడ్డి, రాజామణి, చిన్నస్వామి, పాడిరైతులు పాల్గొన్నారు

అగ్నిమాపక సిలిండర్ల వితరణ



అగ్నిమాపక సిలిండర్లను సీఐకు అందజేస్తున్న తిరుమలరెడ్డి

కార్వేటినగరం: మండలంలోని కేఎం పురం గ్రామానికి చెందిన తిరుమలరెడ్డి రూ.10 వేల విలువ చేసే 4 అగ్నిమాపక సిలిండర్లను సీఐ హనుమంతప్పకు బుధవారం అందజేశారు. సీఐ మాట్లాడుతూ, ప్రమాద సమయంలో అత్యవసరమైన సిలిండర్లను పోలీస్ స్టేషన్‌కు ఇవ్వడం ఆనందంగా ఉందని దాత తిరుమలరెడ్డికి శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజ్‌కుమార్, ఏఎస్ఐ మునికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు విరివిగా సహకార రుణాలు

- డీసీసీ బ్యాంకు సీఈఓ శంకర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ బ్యాంకు సీఈఓ శంకర్ బాబు

గంగాధర నెల్లూరు: రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా డీసీసీ బ్యాంకు సీఈఓ శంకర్‌బాబు అన్నారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం సహకార సంఘాల రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, సహకార సంఘాల బలోపేతంలో రైతులదే కీలకపాత్ర అన్నారు. తమ బ్యాంకు శాఖల్లో కూడా కంప్యూటరీకరణ పూర్తి కావడంతో మెరుగైన సేవలు త్వరితగతిన అందిస్తామన్నారు. సకాలంలో రైతులకు అందజేస్తున్నామని, రైతులకు ఉపయోగపడే ప్రతి విషయంలోనూ తాము శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ మహేష్, జీడీ నెల్లూరు సొసైటీ సీఈఓ విజయ్ కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి భవాని, సూపర్‌వైజర్ మాధవి, సహకార సంఘం స్టాఫ్ అసిస్టెంట్ మునస్వామి, వీఆర్వో లోకనాథం, సిబ్బంది హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

కప్పేస్తే.. కనుమరుగైపోదు!

- ఏడాదిగా శిలాఫలకంపై ముసుగు
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట



మున్సిపల్ భవనాన్ని ప్రారంభిస్తున్న నాటి మంత్రి ఆర్కే రోజా (ఫైల్)

పుత్తూరు: ఒకరు చెరిపేస్తే చెరిగిపోయేది.. కప్పేస్తే కనుమరుగైపోయేది కాదు మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన శాశ్వత అభివృద్ధి పనులు. రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పడిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రిగా ఆర్కే రోజా పనిచేశారు. తనను నగరి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల అవసరాల నిమిత్తం కోట్ల రూపాయలతో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులు చేశారు. ప్రత్యేకించి పుత్తూరులో చేపట్టిన పనుల్లో మున్సిపల్ భవనం, పాలిటెక్నిక్ కళాశాల, షాదీమహల్, మున్సిపల్ పార్క్, ఎలక్ట్రికల్ బరియల్ గ్రౌండ్, ఆర్‌బీకే, సచివాలయ, వెల్‌నెస్ భవనాలు ముఖ్యమైనవి. ఈ క్రమంలో రూ.1.97 కోట్లతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనాన్ని 2024 మార్చి 7న మంత్రి హోదాలో రోజా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కార్యాలయం ముఖద్వారం వద్ద భవన నిర్మాణ విలువ, ప్రారంభకులు, అతిథుల పేర్లతో శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. అదే ఏడాది వచ్చిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సదరు శిలాఫలకంపై అధికారులు కాగితాలు అంటించి మూసివేశారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఎన్నికలు పూర్తయి ఏడాది కావస్తున్నా సదరు శిలాఫలకంపై అంటించిన కాగితాలను తొలగించకపోగా దానిపై మరో బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. అదీకూడా జాతీయ జెండాకు చెందిన బ్యానర్‌ను అస్తవ్యస్తంగా గాలికి వదిలేయడం కమిషనర్ బాధ్యతా రాహిత్యాన్ని స్పష్టం చేస్తోంది. ఇదేదో పొరబాటుగా జరిగిన విషయం కాదు. మాజీ మంత్రి ఆర్కే రోజా పేరు మున్సిపల్ భవన ముఖద్వారం వద్దే కనబడడాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు ముసుగును తొలగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఇకనైనా మున్సిపల్ కమిషనర్ శిలాఫలకంపై ముసుగును తొలగించి పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలా ఎన్నికల సందర్భంగా శిలాఫలకాలు, విగ్రహాలపై వేసిన ముసుగులను అన్ని చోట్ల తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్న విషయాన్ని గుర్తించాల్సి ఉంది.



శిలాఫలకంపై వేలాడుతున్న జాతీయ జెండా బ్యానర్

యజ్ఞోపవీతం తొలగింపుపై ఆగ్రహం



పుత్తూరులో నిరసన వ్యక్తం చేస్తున్న బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు

పుత్తూరు: కర్ణాటక రాష్ట్రంలో బీదర్, షిమోగా పట్టణాల్లో జరిగిన సెట్ పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షకు హాజరయ్యే బ్రాహ్మణ విద్యార్థుల నుంచి యజ్ఞోపవీతం తొలగింపుపై స్థానిక శ్రీగాయత్రి బ్రాహ్మణ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. సంఘ గౌరవాధ్యక్షుడు ఎ.రామకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఎంతో పవిత్రంగా ధరించే యజ్ఞోపవీతాన్ని కత్తిరించి డస్ట్‌బిన్‌లో వేయడం దారుణమన్నారు. హిందూ మత వ్యతిరేక ధోరణితో బ్రాహ్మణ విద్యార్థులను పరీక్షలకు హాజరు కాకుండా చేయాలనే దురుద్దేశంతో ఇలా ప్రవర్తించారంటూ మండిపడ్డారు. కొందరు విద్యార్థులు తమకు జరిగిన అవమానానికి పరీక్ష రాయకుండానే తిరుగుముఖం పట్టారని వారికి తిరిగి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. యజ్ఞోపవీతాలను కత్తిరించిన వారిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంఘ కార్యదర్శి పి.భారతి, నాయకులు హరిప్రసాద్, రమేష్ బాబు, సేతురామన్‌శర్మ, మురళీపురోహిత్, బాలాజీశర్మ, హరిహరన్, సాయినాథరావు, విజయ్‌కుమార్, బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈఓలు, విద్యార్థులు, హెచ్‌ఎంలు

ఎన్‌రోల్‌మెంట్ ర్యాలీ

కార్వేటినగరం: కార్పొరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య పొందవచ్చని ఎంఈఓ-2 విజయకుమార్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలోనే విద్యార్థులను చేర్పించాలని కోరుతూ బుధవారం కార్వేటినగరంలో టీచర్లు, విద్యార్థులతో కలిసి ఎంఈఓ ఎన్‌రోల్‌మెంట్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కోటేశ్వరరావు, గాయత్రీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

పదిలో సర్కారు బడి సత్తా

- ప్రథమ స్థానంలో చింతలపట్టెడ జెడ్పీహెచ్ఎస్



ఎండీ సతీష్, తమిళ్‌సెల్వి, సతీష్‌కుమార్, ఐశ్వర్య



హృతిక్ రోషిణిని అభినందిస్తున్న హెచ్‌ఎం శరవణ, ఏజీఎం నరేష్, డీన్ వరదారెడ్డి, తల్లిదండ్రులు

నగరి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించి సత్తా చాటారు. జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పలువురు 500కు పైగా సాధించి ఔరా అనిపించారు. మండలంలో 12 ఉన్నత పాఠశాలల్లో 930 మంది ఉంటే 922 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 543 మంది ఉత్తీర్ణత సాధించడంతో మొత్తం 58.39 శాతం ఫలితాలు వచ్చాయి. చింతలపట్టెడ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎండీ సతీష్ (582), ఆర్‌ఈ తమిళ్‌సెల్వి (579) మార్కులు సాధించారు. ఏకాంబరకుప్పం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థి ఎండీ సతీష్‌కుమార్ (575), పుదుపేట జడీహెచ్ఎస్‌కు చెందిన కేడీ ఐశ్వరయ్య (569), నగరి బాలికల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆర్.ధవాని (557), నాగరాజకుప్ప జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని లిరిషా (550), సత్రవాడ జడ్పీహెచ్ఎస్‌కు విద్యార్థులు ఎస్‌సీ కావ్య (549), బీఎస్ పాన్‌మొళి (549), ఎం.కొత్తూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి లీలాశ్రీ (537), తడుకుపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి పి.శశికాంత్ (535) ముడిపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యారి సి.అలేఖ్య (517), పీసీఎన్ జీహెచ్ఎస్ విద్యార్థి వెంకటేశ్ (513) మార్కులు సాధించారు. చింతలపట్టెడ జెడ్పీహెచ్ఎస్ 81 శాతం సాధించింది.

పుత్తూరులో 60.53 శాతం ఉత్తీర్ణత



సి.అమృత, ఎస్.మేఘన

పుత్తూరు: మండలం నుంచి 679 మందికి గాను 411 మంది విద్యార్థులు (60.53 శాతం) ఉత్తీర్ణత సాధించారు. రాచపాళెం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన సి.అమృత(571), జీవన్‌కుమార్(563), పుత్తూరు బాలికల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్.మేఘన(571), ఎం.కె.కీర్తి(562) మార్కులు సాధించారు. గోపాలకృష్ణాపురంలోని గురుకుల పాఠశాలలో అత్యధికంగా 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

పుత్తూరు టాపర్‌గా రోషిణి

స్థానిక శ్రీచైతన్య పాఠశాలకు చెందిన టి.హృతిక్‌రోషిణి 596 మార్కులు సాధించి పుత్తూరు టాపర్‌గా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరవణ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించారని తెలిపారు.

విజయపురం టాపర్ అలేఖ్య



అలేఖ్య, రుకేష్‌వర్మ, నితీష్

విజయపురం: విజయపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మొత్తం 177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 127 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 72శాతం ఉత్తీర్ణత నమోదైంది. విజయ పురం ఉన్నత పాఠశాల విద్యార్థిని అలేఖ్య 592 మార్కులతో మండల టాపర్ నిలిచింది. రుకేష్‌వర్మ (563), నితీష్ (560) మార్కులు సాధించారు.

నింద్రలో 65.9 శాతం



అనుష్క

నింద్ర: మండలంలో పదో తరగతి విద్యార్థులు 65.9 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శ్రీధర్‌రాజు తెలిపారు. మొత్తం 194 మంది హాజరుకాగా అందులో 128 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.అనుష్క 542, సునీత 538, గౌతమ్ 524 మార్కులు సాధించారు. కొత్త అరూరులో 88 మందికి 87 మంది ఉత్తీర్ణులయ్యారు, అత్తూరు పాఠశాలలో 28 మందికి 18 మంది, శ్రీరామపురంలో 15 మందికి నలుగురు, నింద్రలో 52 మందికి 34 మంది, చవరంబాకంలో 12 మందికి ఏడుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

పెనుమూరు మండల టాపర్‌గా జ్ఞాన హర్ష



జ్ఞానహర్ష, మనీష

పెనుమూరు(కార్వేటినగరం): పెనుమూరు మండల టాపర్‌గా కుప్పం కె.జ్ఞాన హర్ష నిలిచాడని ఎంఈఓ రాజేంద్రన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 210 మంది టెన్త్ పరీక్షలు రాయగా, వీరిలో114 మంది ఉత్తీర్ణులయ్యారని, 54.29 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. పెనుమూరులోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థి జ్ఞానహర్ష 571 మార్కులు, ఉగ్రాణపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థినులు పి.పూర్ణిమ 569 మార్కులు, ఎస్.మనీషా 568 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని చెప్పారు. అలాగే సి.జోషిత 567 మార్కులతో 4వ స్థానంలో నిలిచింది.

చదువుల పొదరిల్లు

–నాడు అక్క.. నేడు తమ్ముడు



తల్లిదండ్రులతో ప్రశాంత్

కార్వేటినగరం: గ్రామంలో చిన్న పాటి కిరాణా కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న రేఖ, వెంకటేష్ కుటుంబం చదువుల పొదరిల్లుగా మారింది. వారికి ఇద్దరు సంతానం. ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే కావడంతో ఇద్దరు పిల్లల్ని కత్తెరపల్లె ఉన్నత పాఠశాలలో చదివించారు. గత ఏడాది వారి కుమార్తె సాయి సౌమ్య నియోజకవర్గ స్థాయిలో టాపర్‌గా నిలిచింది. ఇప్పుడు తమ్ముడు ప్రశాంత్ 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అతడిని హెచ్‌ఎం చంగల్‌రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్వేటినగరం 71.5 శాతం..



ప్రశాంత్

కార్వేటినగరం: మండలంలో పరీక్షలు రాసిన 411 టెన్త్ విద్యార్థుల్లో 294 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ ఎం.విజయకుమార్ తెలిపారు. మొత్తం 71.5 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కత్తెరపల్లె ఉన్నత పాఠశాలకు చెదిన ఎం.ప్రశాంత్ 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిస్తే, అదే స్కూల్‌కు చెందిన చిన్ని 534, ఎస్.గాయత్రీ 534, తరుణ్ 519, హారిక 519 మార్కులు సాధించి 3, 4వ స్థానాల్లో నిలిచారు. కేఎం పురంలో ఎస్.జ్యోష్‌రాజ్ 537, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాలలో ఉమామహేశ్వరి 533, ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హేమంత్ 536, శ్రీలక్ష్మీనరసింహా (ప్రైవేటు)పాఠశాలకు చెందిన విశ్వవాసురాయల్ 580 మార్కులు సాధించారని వివరించారు.

వెదురుకుప్పంలో 66 శాతం..

వెదురుకుప్పం: టెన్త్ ఫలితాల్లో మండలంలో 66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ మహేశ్వర రావు తెలిపారు. జక్కిదొన జెడ్పీ హైస్కూల్‌లో 76 శాతం, పచ్చికాపల్లం జెడ్పీ హైస్కూల్ 50 శాతం ఉత్తీర్ణత సాధించాయని, మండలంలో మొత్తం 364 మంది పరీక్షలు రాయగా 239 మంది పాసైనట్టు చెప్పారు.త జక్కిదొన జెడ్పీ హైస్కూల్‌కు చెందిన మేఘన 578 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని మహర్షి, సోక్రటీస్ ప్రైవేటు పాఠశాలలు సైతం టెన్త్ ఫలితాల్లో సత్తా చాటాయి.

'విశ్వం' వంద శాతం ఉత్తీర్ణత



విద్యార్థులను అభినందిస్తున్న విశ్వం స్కూల్ యాజమాన్యం

గంగాధరనెల్లూరు: పదవ పరీక్షల్లో మండలంలోని సుందరరాజపురం గ్రామం వద్ద ఉన్న విశ్వం పబ్లిక్ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. స్కూల్ విద్యార్థి ఎస్.కుష్మిత్ (576), బి.భరత్(564), యస్.వరుణ్ సందేశ్, పి.పూర్ణచంద్రసాయి (559) ఐ.అరవింద్(554) వరుసగా తొలి ఐదు స్థానాల్లో నిలిచారు.18 మంది విద్యార్థులు ఐదువందలకు పైగా మార్కులు సాధించారని స్కూల్ అధినేతలు జయచంద్రారెడ్డి, చిట్టిబాబు తెలిపారు. విద్యార్థులను స్కూల్ యాజమాన్యం, టీచర్ల బృందం ప్రత్యేకంగా అభినందించింది.



పాలసముద్రం: మండల టాపర్లను సన్మానిస్తున్న టీచర్లు, గ్రామపెద్దలు

మండల టాపర్లకు సన్మానం

పాలసముద్రం: మండలంలో ఐదు హైస్కూళ్ల నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాసిన 181 మంది విద్యార్థుల్లో 149 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 83 శాతం ఉతీర్ణత సాధించినట్టు ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. తిరుమళరాజుపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎల్.అభినయ 563 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.అదే స్కూల్‌కు చెందిన జే.పావని 561మార్కులతో ద్వితీయ స్థానం, కే.శరణ్య(553) తృతీయ స్థానంలో నిలవడం విశేషం! వారిని టీచర్లు, గ్రామ పెద్దలు పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి సన్మానించారు.

మెరిసిన పేదింటి ఆణిముత్యాలు



సతీష్

నగరి : నేత కూలీ బిడ్డ పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాడు. మున్సిపల్ పరిధి చింతలపట్టెడకు చెందిన ఎంఎస్ డిల్లి, ఎంఎస్ సత్య దంపతుల కుమారుడు ఎండీ సతీష్ చింతలపట్టెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 582 మార్కులు సాధించాడు. పేద కుటుంబం కావడంతో ప్రతి రోజు తండ్రికి నేత పనిలో సహకారం అందించి పాఠశాలకు వెళ్లి చదివేవాడు. ఇంటర్‌లో ఎంపీసీ తీసుకొని ఐఐటీ పూర్తి చేస్తానంటున్నాడు. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అత్యధిక మార్కులు సాధించగలిగానని సతీష్ సంతోషం వ్యక్తం చేశాడు.



అలేఖ్యకు స్వీటు తినిపిస్తున్న తల్లి

విజయపురం : మండలంలోని సూరికాపురం గ్రామానికి చెందిన మునిశేఖర్, హేమావతికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. ఇందులో రెండో కుమార్తె అలేఖ్య ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. బుధవారం విడుదలైన పది పరీక్షల్లో 592 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. రెండెకరాల పొలంలో వ్యవసాయ చేస్తూ జీవిస్తున్న వీరి కుటుంబంలో అయిదేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు. అయినా తల్లి పిల్లలకు ఏ లోటు రాకుండా చదివిస్తోంది. తల్లి కష్టాలను చూసిన కూతురు పదిలో అత్యధిక మార్కులు సాధించి తల్లికి కానుకగా ఇచ్చింది.

కుమార్ స్వామిరెడ్డికి సన్మానం



కుమార్‌స్వామిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల నాయకులు

విజయపురం: వడమాలపేట మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు బుధవారం మాజీ మంత్రి ఆర్కే రోజా సోదరుడు కుమార్‌స్వామి రెడ్డిని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. వడమాలపేట మండల యూత్ అధ్యక్షుడు భరత్‌కుమార్‌తో పాటు నూతనంగా ఎంపికైన 22 మంది అనుబంధ విభాగ అధ్యక్షులు ఆయనను కలిశారు. తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, పవన్‌కుమార్, హరిష్, గణేష్, చంద్ర, సాయి, మనోజ్, వేణు, సుబ్రమణ్యం, ముస్తఫా, నజీర్, తదితరులు పాల్గొన్నారు.


బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్ట్

పుత్తూరు: స్థానిక గేట్‌పుత్తూరులోని కేబిన్ వద్ద బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఓబయ్య తెలిపారు. కామరాజ్‌నగర్‌కు చెందిన పి.ఆర్ముగం(55)ను అరెస్ట్ చేసి అతని నుంచి రూ.7 వేలు విలువ చేసే 46 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

సివిల్స్ ర్యాంకర్‌కు అభినందన

నారాయణవనం: సివిల్స్‌లో ర్యాంకును సాధించి ఐఏఎస్‌కు ఎంపికైన సురేష్‌ను సత్యవేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ అభినందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, నారాయణవనం మండలం గోవిందప్పనాయుడు కండ్రిగ వాసి ఐఏఎస్‌కు ఎంపిక కావడం నియోజకవర్గానికే గర్వకారణమని అన్నారు. ఐఏఎస్ అధి

ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం: రాగి వైరు చోరీ



ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్

పాలసముద్రం: ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి రాగి వైరు చోరీ చేసిన సంఘటన బుధవారం మండలంలోని శ్రీకావేరిరాజుపురంలో వెలుగులోకి వచ్చింది. వివరాలు.. గ్రామానికి చెందిన అన్బలగన్ అన్బలగన్, షణ్ముగం బోరు బావులకు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దీనిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. బుధవారం రాత్రి దొంగలు ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి, అందులోని ఆయిల్, రాగి తీగలను చోరీ చేశారు. పంటలకు నీళ్లు పారించలేని పరిస్థితి కలిగిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉగ్రదాడికి నిరసనగా బీజేపీ నేతల ర్యాలీ



పుత్తూరులో బీజేపీ నాయకుల నిరసన

పుత్తూరు: జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ పుత్తూరు మండల బీజేపీ నాయకులు బుధవారం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గిరిప్రసాద్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నకేశవులు, బాబు, హరిబాబు, కుమార్‌స్వామిరెడ్డి, గోవిందరాజులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి



జ్యూస్ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న నగరి డీఎస్పీ

కార్వేటినగరం: ఫ్యాక్టరీల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని నగరి డీఎస్పీ సయద్ మహ్మద్ అజీజ్ కోరారు. బుధవారం మండలంలోని అన్నూరు వద్ద ఏబీసీ జ్యూస్ ఫ్యాక్టరీని ఆకస్మికంగా సందర్శించి పైవిధంగా ఆదేశించారు. ఫ్యాక్టరీని తనిఖీ చేసి విధి విధానాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐ హనుమంతప్ప, ఎస్ఐ రాజ్‌కుమార్, ఇంటెలిజెన్స్ సిబ్బంది శివకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మక్కలతూరులో ఒక్కరే పాస్..!



యోగిత

గంగాధర నెల్లూరు: మండలంలో టెన్త్ పరీక్షలు రాసిన 522 మందిలో 285 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓలు ఆంజనేయులు శెట్టి, యుగంధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 55 నమోదైనట్టు చెప్పారు.కాలేపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని యోగిత 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. నెల్లేపల్లి పి. హితేష్ 581, డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం. లక్ష్మీ దీక్షిత 581 మార్కులతో రెండవ స్థానం, బాలగంగానపల్లెలో అర్చన 570 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఇక, ముక్కలతూరు హైస్కూల్ విద్యార్థులు 25 మందిలో ఒక్క విద్యార్థి మాత్రమే 231 మార్కులతో పాసవడం గమనార్హం! అలాగే మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో 55 మందిలో 18 మంది, తూగుండ్రంలో 69 మందికిగాను 23 మంది మాత్రమే పాసయ్యారు.

ఎస్సార్‌పురం టాపర్ లక్ష్మి



లక్ష్మి

శ్రీరంగరాజపురం: మండలంలో టెన్త్ పరీక్షలు రాసిన 284మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో 87 మంది మాత్రమే ఉతీర్ణులయ్యారు. 49 కొత్తపల్లిమిట్ట విజయవాణి పాఠశాలకు చెందిన విద్యార్థిని లక్ష్మి 586 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.రెండోస్థానం శ్రీరంగరాజపురం జెడ్పీ హైస్కూలు విద్యార్థి విష్ణు(576), 49కొత్తపల్లిమిట్ట విద్యార్థిని నవ్య మూడవ (569) స్థానంలో నిలిచారు. మండలం మొత్తం కేవలం 30శాతం ఉత్తీర్ణత మాత్రమే సాధించడం గమనార్హం.